www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# మోడీ ప్రధానిగా 4,399 రోజులు ఆలయంలో ప్రత్యేక పూజలు

### బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ

**వేంపల్లె, జూన్10. అక్షర టైమ్స్:-** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరుసగా 4,399 రోజుల పాటు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తూ చరిత్రలో నిలిచారని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకోవడం విశిష్టమైన మైలురాయిగా నిలిచిందన్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని శ్రీ దుర్గమ్మ ఆలయంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ దేశ శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. జీఎస్టీ అమలు, కోవిడ్-19 మహమ్మారి సమయంలో తీసుకున్న చర్యలు, చంద్రయాన్-3 విజయవంతమైన ప్రయోగం, ఆర్టికల్-370 రద్దు, డిజిటల్ చెల్లింపుల విస్తరణ, జాతీయ రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధి వంటి పలు కార్యక్రమాలను మోదీ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసిందన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఉజ్వల యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఆయుష్మాన్ భారత్, స్కిల్ ఇండియా, స్టార్టప్ ఇండియా, ముద్ర రుణాలు, పీఎం సూర్యఘర్, పీఎం విశ్వకర్మ వంటి పథకాల ద్వారా వివిధ వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, కడప జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు సునీల్,



జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీను, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం-అభివృద్ధికి గీటురాయిగా నరేంద్ర మోదీ పాలన

### శ్రీ వల్లీ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

**వేంపల్లె,జూన్10.అక్షర టైమ్స్:-** దేశ ప్రధాని నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి 12 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా స్థానిక పట్టణంలోని శ్రీ వల్లీ సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలనలో 4399 రోజుల పాటు దేశానికి నిరంతర సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా కరోనా కష్టకాలంలో ఉచిత బియ్యం, కోవిడ్ వ్యాక్సిన్ అందించిందని



తెలిపారు. అలాగే ట్రిపుల్ తలాక్ రద్దు, ఆర్టికల్ 370 రద్దు, అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు వంటి చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు. జన్ ధన్ యోజన, ముద్రా యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో దేశ అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. దేశవ్యాప్తంగా మౌలిక వసతుల అభివృద్ధి, జాతీయ రహదారుల విస్తరణతో పాటు కోవిడ్ సమయంలో 60 దేశాలకు వ్యాక్సిన్ పంపిణీ ద్వారా భారత్ అంతర్జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత, మంజుల, కీర్తన, విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు విశ్వనాథ రెడ్డి, దివాకర్, సురేష్, జయన్న, ఆలయ ప్రధాన అర్చకులు గిరిస్వామి, సింగనమల సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మల నాయుడు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలపై విస్తృత స్థాయి సమీక్ష సమావేశం

### ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల అమలు పై ప్రజా ప్రతినిధులతో: మంత్రి నిమ్మలనాయుడు

**ఆదోని,జూన్10.అక్షర టైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా ప్రజా ప్రతినిధులతో మంత్రి నిమ్మల నాయుడు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు మరియు మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై విజయవాడలోని జలమండలి కార్యాలయంలో జిల్లా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలో రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు కల్పన వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెంచుతూ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అవసరాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు జిల్లా ప్రజల ఆకాంక్షలను అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని ఆమె కోరారు. జిల్లా అభివృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు సమిష్టంగా పనిచేస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు సూచించారు. కర్నూలు జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా జిల్లాగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తి పాటినాగరాజు, పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు, ఎమ్మిగనూర్ జయ నాగేశ్వర్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసి ఆది కృష్ణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, ఆదోని నియోజకవర్గ ఇన్చార్జ్ మీనాక్షి నాయుడు, మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు నియోజకవర్గం ఇన్చార్జి వైకుంఠ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ శాంతి నికేతన్ స్కూల్‌లో సీబీఎస్ఈ ఎలైట్ బ్లాక్ ప్రారంభం

### విద్యార్థులకు ఆధునిక విద్యా సౌకర్యాల కల్పనకు మరో ముందడుగు

**నంద్యాల,జూన్10.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని శ్రీ శాంతి నికేతన్ స్కూల్‌లో నూతనంగా నిర్మించిన సీబీఎస్ఈ ఎలైట్ బ్లాక్ ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ చైర్మన్ సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై ఎలైట్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి , రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణ రెడ్డి , క్రాంతినగర్ టీడీపీ నాయకుడు శ్రీనివాసులు , కాపు సంఘ నాయకుడు మిలటరీ శ్రీనివాసులు పాల్గొన్నారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక




వసతులు అందించడంలో శ్రీ శాంతి నికేతన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీబీఎస్ఈ ఎలైట్ బ్లాక్ విద్యార్థుల ప్రతిభను మరింత మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవేట్ పాఠశాల కరస్పాండెంట్లు వికాస్ స్కూల్ వలి,




రాయల్ స్కూల్ ఇషాక్ వలి, నలంద స్కూల్ ఉత్తేజ్, సాయి వాణి స్కూల్ హుస్సేన్ భాషా, నవభారత్ స్కూల్ మోయిన్, అభ్యుదయ స్కూల్ వలి మరియు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలి: టిడిపి నాయకులు

### కౌతాళం నందు మండల స్థాయి ( సర్)స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం
### కార్యకర్తలకు దిశనిర్దేశం చేసిన జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య మరియు ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి సోదరులు రామకృష్ణ రెడ్డి
### పారదర్శకాతతో, బాధ్యతగా ప్రతి కార్యకర్త పనిచెయ్యాలి: మండల అధ్యక్షులు సురేష్ నాయుడు
### ఒక్క నకిలీ ఓటు ఉండకూడదు,ఇది ప్రజాస్వామ్యనికి మనం ఇచ్చే గౌరవం
### సీనియర్ నాయకులు ఆడివప్పగౌడ్,సింగల్ విండో చైర్మన్ వెంకటపతి రాజు,పట్టాభి క్లస్టర్స్ కాత్రికి చంద్ర,ఈరన్న, తిక్కయ్య

**కౌతాళం,జూన్10.అక్షర టైమ్స్:-** బుధవారం రోజున కౌతాళం మండలం రాజానగర్ క్యాంపు నందు కార్యకర్తలకు బూత్ కన్వీనర్లకు, యూనిట్ ఇంచార్జీలకు మరియు గ్రామ అధ్యక్షులకు(సర్) నకిలీ ఓట్ల తొలగింపు, మరణించిన వ్యక్తుల ఓట్ల తొలగించి,ఓటర్ లిస్ట్ నందు తప్పులు ఉంటే సరిదిద్ది,18సం"నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిపించి ప్రజాస్వామ్యనికి రక్షణగా నిలువలాని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామలింగ అన్న,కురువ వీరేష్,అయ్యప్ప,సన్నప్ప, డా"రాజానందు,ముకన్న,






గిరి,రమేష్,రామన్న గౌడ్,నభీ సాబ్,షేక్షవాలి,చంద్రప్ప గౌడ్, కురువ నగేష్ మొదలగు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

# పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం

### మహిళల భద్రత, బాల్య వివాహాలద నివారణ, సైబర్ నేరాలపై అవగాహన: సీఐ టి.నరసింహులు





**వేంపల్లె,జూన్10.అక్షర టైమ్స్:** స్థానిక పట్టణంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా శ్రీరామ్ నగర్ కాలనీలో సీఐ టి. నరసింహులు బుధవారం పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ టి. నరసింహులు మాట్లాడుతూ మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, అత్యవసర సేవల కోసం 112 డయల్ వినియోగం, అలాగే పోక్సో చట్టాల గురించి ప్రజలకు వివరించారు. రోడ్డు భద్రత, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యత, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై కూడా అవగాహన కల్పించారు. పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని సీఐ నరసింహులు సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే 112కు డయల్ చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలి

### డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జూన్10.అక్షర టైమ్స్:** ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేయాలని డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సూచించారు. బుధవారం బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలం వేదికగా నిర్వహించిన మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై ప్రతి కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ విధి విధానాలు, కార్యకర్తల బాధ్యతలు, అమలు ప్రక్రియ, ఓటరు జాబితాల నిర్వహణ, ఓటర్ల నమోదు మరియు సవరణలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

# బద్వేల్ లో సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

**బద్వేల్,జూన్10.అక్షర టైమ్స్:-** బద్వేలు పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న డిసిసి బ్యాంక్ ఛైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కార్యాలయంలో బుధవారం కేక్ కట్ చేసి నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ



బాలకృష్ణ కేవలం నటుడిగానే కాకుండా సేవా దృక్పథంతో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తూ సమాజానికి సేవ చేస్తున్న మహనీయులని కొనియాడారు. ఐదు దశాబ్దాలకు పైగా విశిష్టమైన నటనతో తెలుగు సినీ రంగాన్ని అలరించిన ఆయన, భవిష్యత్తులో మరెన్నో విజయవంతమైన చిత్రాలు చేయాలని ఆకాంక్షించారు. బాలకృష్ణ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు, పలువురు ప్రముఖులు పాల్గొని బాలకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు

### జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె,జూన్10.అక్షర టైమ్స్:-** జనసేన పార్టీ అధ్యక్షులకు రాజకీయకార్యదర్శి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్‌కు పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి రవిశంకర్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ ఆశయాల సాధన, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగే ఆయన నాయకత్వం ఆదర్శప్రాయమని తెలిపారు. ఈ పుట్టినరోజు ఆయన జీవితంలో మరిన్ని విజయాలు, ఉన్నత పదవులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజల ఆశీస్సులతో ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని దాసరి రవిశంకర్ కోరారు.

# ఎస్టీ హోదా వాగ్దానం ఎక్కడ.? కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించిన: వాల్మీకులు



**ఆదోని,జూన్10.అక్షర టైమ్స్:–** ఆదోని పట్టణం భీమాస్ నందు నిర్వహించిన వాల్మీకులను ఎస్టి (షెడ్యూల్డ్ ట్రైబ్) జాబితాలను చేర్చుతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని వాల్మీకి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై నిర్వహించిన సమావేశంలో వారు విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాల్మీకి సంఘం నాయకుడు రామ్ భీం నాయుడు మాట్లాడుతూ,వాల్మీకుల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్టీ రిజర్వేషన్ సాధన కోసం వాల్మీకులు పార్టీలకు అతీతంగా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉన్నది ప్రస్తుతం డబల్ ఇంజన్ సర్కారు సారధ్యంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కాబట్టి కూటములో భాగస్వామ్ గా ఉన్నారు ప్రధానమంత్రి మోదీతో చర్చించి వాల్మీకులను ఎస్టీలుగా పునరుద్ధరణ చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం వాల్మీకి సోదరులారా మన ఇంట్లో కూర్చుంటే ఎస్టీ రాదు ప్రతి ఒక్క వాల్మీకి రోడ్డుమీదికి వచ్చి మన గలాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తే తప్ప ఎస్టి రాదు. ఎస్టీ సాధ్యమైతే మన పిల్లల భవిష్యత్తు వాల్మీకిల జీవితాల్లో వెలుగు ఉంటుంది ఈ ఎస్టీ సాధన కోసం ఉద్యమాల బలంగా నిర్మించాల్సిన అవసరం ఉన్నది అందుకోసం వాల్మీకుల సనద్ధం కావాల్సిందే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వాల్మీకి సంఘం రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఆర్మీ దానాపురం లక్ష్మన్న, కౌన్సిలర్ సురేష్, హనుమన్న,బోయగిరి గోవిందు,నీలకంఠ, గజేంద్ర, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

# మోదీ దీర్ఘాయుష్షు కోసం వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు







**దేశ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడు, మోదీ నాయకత్వంలో దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది: ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని,జూన్10.అక్షర టైమ్స్:–** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలనలో 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మంగరాయ స్వామి ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి కి దేవస్థానం విచారణ కర్త నక్మత్ శ్యాంప్రసాద్, ఆదోని పట్టణ సంఘం అధ్యక్షుడు శ్రీధర్, ఆలయ మేనేజర్ బీమా చార్, ప్రధాన అర్చకులు గురాచార్ వేద పండితులు నేరణికి దత్తాత్రేయ శాస్త్రి గరుడాద్రి రమేష్,వేణుగోపాల్ శర్మ పూర్ణ కుంభాలతో స్వాగతం పలికి మంత్రోచ్చారణాల మధ్య ప్రత్యేక హోమాలు,అర్చనలు నిర్వహించి దేశ ప్రధానమంత్రి మోదీఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలిగి దేశానికి మరింత సేవ చేయాలని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అని రంగాలలో విశేష పురోగతి సాధించిందన్నారు. అభివృద్ధి సంక్షేమం, జాతీయ భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్టను పెంపొందించడంలో మోడీ సేవలు చరిత్రాత్మకమని కొనియాడారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ దేశాన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తున్న నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ కి భగవంతుడు మరింత శక్తి, సామర్థ్యాలను ప్రసాదించి, భారతదేశాన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ, వ్యవసాయ, పారిశ్రామిక, సైనిక, అంతరిక్ష రంగాలలో ప్రపంచ అగ్రగామి దేశంగా తీర్చిదిద్దే నాయకత్వాన్ని కొనసాగించేలా ఆశీర్వదించాలని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ గారికి కూడా ఆయురారోగ్యాలు ప్రసాదించి, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసే శక్తిని ఇవ్వాలని ప్రత్యేకంగా ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ ప్రాగాణంలో భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విట్టా రమేష్, సీనియర్ నాయకులు దేశాయ్ చంద్రన్న, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు గునిగిరి నీలకంఠ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, నియోజకవర్గ కో–కన్వీనర్ నాగరాజు గౌడ్, వెల్లాల మధుసూదన శర్మ, సురేష్,మండల అధ్యక్షులు వేణుగోపాల్, ఉషారాజు, మహబూబ్ బాషా, నాగార్జున, , సింహం నాగేంద్ర, దేశాయ్ గిరి, దేశాయ్ రవీంద్ర, బంక ముని, దేశాయ్ చక్రవర్తి, కోసిగయ్య, రామకృష్ణ, నాగేష్, సుశీలమ్మ, దుర్గాప్రసాద్, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మండల స్థాయి (ఎస్ఐఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం నిర్వహణ

**టీడీపి పార్టీ అధిష్టానం, నియోజకవర్గం ఇంచార్జి ఆదేశాలతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వెల్లడి..**

**బూత్ కన్వీనర్లకు, యూనిట్ ఇంచార్జీలకు, పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం**

**టీడీపి పార్టీ మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున**





**పెద్దకడుబూరు,జూన్10.అక్షర టైమ్స్:–** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు మరియు మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి సూచనల మేరకు పెద్దకడబూరు మండలంలో బుధవారం టీడీపీ మండల స్థాయి (ఎస్ఐఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున పార్టీ కార్యకర్తలకు, బూత్ కన్వీనర్లకు, యూనిట్ ఇంచార్జీలకు, గ్రామ అధ్యక్షులకు (ఎస్ఐఆర్) పై ప్రత్యేకంగా దిశానిర్దేశం చేశారు... ఆయన మాట్లాడుతూ "ప్రతి కార్యకర్త ఓటర్ల జాబితా పరిశీలనలో పారదర్శకత, బాధ్యతతో వ్యవహరించాలని, ఒకే వ్యక్తికి డబుల్ ఓట్లు ఉండకూడదని, నకిలీ ఓట్ల తొలగింపు, మరణించిన వ్యక్తుల పేర్ల తొలగింపు, ఓటర్ల జాబితాలోని తప్పుల సవరణ, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి కోడిగుడ్ల ఏసోబు, ఉపాధ్యక్షులు విజయ్, చిన్నతుంబలం సొసైటీ చైర్మన్ నర్సప్ప, క్లస్టర్ ఇంచార్జ్ మురళి, జనరల్ సెక్రటరీ రామాంజనేయులు, ఎమ్.జి నరసన్న లు హాజరై కార్యకర్తలకు విలువైన సూచనలు అందించారు. నౌలేకల్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ సమావేశంలో యూనిట్ ఇంచార్జ్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు మునెప్ప, వెంకటేష్, ఈరన్న, చంటన్న, బాపులదొడ్డి నర్సిరెడ్డి నాగరాజు, పీకలబేట్ వలీ బాషా, హనుమాపురం ఈరన్న, రంగన్న, దొడ్డిమేకల వెంకటేష్, ధర్మన్న, హెచ్. మురిణి, దమ్ముల శివ, కేశావా, రామ్మూర్తి, నౌలేకల్ నరసింహులు, నగేష్, రాజు, తారాపురం నరసింహులు, బసలదొడ్డి రాజాబ్, కే పెద్ద ఆంజనేయ, హనుమంతు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ప్రతి ఓటు విలువైనదే అనే సందేశంతో నిర్వహించిన ఈ (ఎస్ఐఆర్) కార్యక్రమం యొక్క ప్రత్యేక సమావేశం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది.

# పారదర్శకంగా యురియా బస్తాలను ప్రతి రైతుకు పంపిణి చేయాలి- ఏవో

**మేకడోనా గ్రామంలో యూరియా పంపిణీని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని సుచరిత**



**పెద్దకడుబూరు,జూన్10.అక్షర టైమ్స్:–** మండల పరిధిలోని మేకడోన గ్రామంలో బుధవారం యూరియా పంపిణీని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని సుచరిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేకడోన గ్రామంలో రైతులకు యూరియా, ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ఎరువుల పంపిణీ జరగాలని సూచించడం జరిగిందన్నారు. అలాగే ఈ సందర్భంగా యురియా బస్తాలు కావాలనుకున్న రైతులు ఎపిఎఐఎమ్ఎస్ యాప్ ద్వారా నమోదు చేసుకుని, అవసరమైన పత్రాలు అయిన పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు మరియు ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ ను అందుబాటులో ఉంచుకొని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ల ద్వారా ఎరువులు పొందాలని సూచించారు. అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం యూరియా సరఫరా చేయబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# మీరు వాడిన దానికంటే ఎక్కువ కరెంట్ బిల్లు వస్తుందాఒక్క కాల్‌తో సమస్యకు చెక్ పెట్టండిలా..




ఎండలు మండిపోతున్నాయి.. ఇంట్లో ఫ్యాన్లు, ఏసీలు ఫుల్ స్పీడ్‌లో తిరుగుతున్నాయి. అయితే గాలి చల్లగా ఉన్నా.. నెలాఖరున వచ్చే కరెంట్ బిల్లు మాత్రం చెమటలు పట్టిస్తోంది.. మీరు వాడిన దానికంటే ఎక్కువ బిల్లు వస్తోందా మీటర్ రీడింగ్‌లో తప్పులున్నాయని అనుమానంగా ఉందా ఆందోళన వద్దు.. ఒక్క కాల్‌తో మీ సమస్యకు ఎలా చెక్ పెట్టాలో తెలుసుకుందాం. భానుడి భగభగలు మొదలయ్యాయి. వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం విపరీతంగా పెరిగింది. అయితే వీటి వాడకంతో పాటు నెలాఖరున వచ్చే విద్యుత్ బిల్లు కూడా సామాన్యుల జేబుకు చిల్లు పెడుతోంది. చాలా సందర్భాల్లో మనం వాడిన దానికంటే ఎక్కువ బిల్లు రావడం, రీడింగ్‌లో తప్పులు జరగడం చూస్తుంటాం. ఇలాంటప్పుడు ఆందోళన చెందకుండా, మీ హక్కులను ఎలా ఉపయోగించుకోవాలో, బిల్లును ఎలా తగ్గించుకోవాలో ఇప్పుడు చూద్దాం.

**అధిక బిల్లుకు కారణాలేంటి..?**

కేవలం వాడకం పెరగడమే కాకుండా ఇతర సాంకేతిక కారణాల వల్ల కూడా బిల్లు భారీగా రావచ్చు.

మీటర్ లోపాలు: విద్యుత్ మీటర్ మొరాయించడం లేదా వేగంగా తిరగడం.

రీడింగ్ తప్పులు: సిబ్బంది రీడింగ్ తీసేటప్పుడు అంకెలు తప్పుగా నమోదు చేయడం.

బకాయిలు: గత నెల కట్టిన బిల్లు అప్‌డేట్ కాకపోవడం వల్ల, ఆ మొత్తం ప్రస్తుత బిల్లులో కలిసి రావడం.

పరిష్కారం మీ చేతుల్లోనే: హెల్ప్‌లైన్ నంబర్ 1912

విద్యుత్ బిల్లులో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే మీరు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. కేంద్రం దేశవ్యాప్తంగా 1912 అనే ఒకే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ నుండి 1912కు కాల్ చేసి, మీ కస్టమర్ ఐడి లేదా == నంబర్ చెబితే ప్రతినిధులు ఫిర్యాదు నమోదు చేసుకుంటారు. ఈ నంబర్ రోజులో 24 గంటలూ అందుబాటులో ఉంటుంది.

వాట్సాప్ ద్వారా సులభంగా..

కాల్ చేయడం ఇబ్బందిగా అనిపిస్తే, మీరు వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.

మీ ఫోన్‌లో 8800001915 నంబర్‌ను సేవ్ చేసుకోండి.

అని మెసేజ్ పంపి, అక్కడ వచ్చే ఆప్షన్లలో మీ భాషను ఎంచుకుని ఫిర్యాదు నమోదు చేయండి.

ఫిర్యాదు చేశాక మీకు వచ్చే రిఫరెన్స్ నంబర్ ద్వారా మీ సమస్య ఏ దశలో ఉందో ట్రాక్ చేయవచ్చు. సాధారణంగా 3 నుండి 7 రోజుల్లో అధికారులు మీ ఇంటికి వచ్చి మీటర్ తనిఖీ చేస్తారు.

బిల్లు తగ్గించుకోవడానికి చిట్కాలు

ఫిర్యాదు చేయడంతో పాటు మనం కూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే బిల్లును నియంత్రించవచ్చు..

బల్బులు: పాత ఫిలమెంట్ బల్బుల స్థానంలో ాజుణ బల్బులను వాడండి. ఇవి 80శాతం వరకు విద్యుత్‌ను ఆదా చేస్తాయి.

స్టార్ రేటింగ్: ఏసీ లేదా ఫ్రిజ్ కొనేటప్పుడు 5–స్టార్ రేటింగ్ ఉన్నవి ఎంచుకోండి.సీ టెంపరేచర్: ఏసీని ఎప్పుడూ 24డిగ్రీ నుండి 26డిగ్రీ మధ్య ఉంచడం వల్ల కంప్రెసర్ మీద భారం తగ్గి బిల్లు తక్కువగా వస్తుంది.

అనవసర ప్లగ్స్: వాడనప్పుడు మొబైల్ ఛార్జర్లు, టీవీ స్విచ్‌లు ఆపివేయండి. ప్లగ్ పాయింట్లలో ఉండే లీకేజ్ కరెంట్ కూడా బిల్లు పెరగడానికి కారణమవుతుంది.

# ప్లాస్టిక్ రహిత పంచాయతీకి సహకరించాలి

**ఈ నెలాఖరు నాటికి ప్లాస్టిక్ కవర్ల నిల్వలను పూర్తిగా విక్రయించాలని అధికారుల సూచన**



**వేంపల్లె,జూన్10.అక్షర టైమ్స్:–** వేంపల్లె గ్రామ పంచాయతీని ప్లాస్టిక్ రహిత పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి వ్యాపారస్తుడు సహకరించాలని పంచాయతీ స్పెషల్ అధికారి వెంకటసుబ్బయ్య, పంచాయతీ ఇన్‌చార్జి ఈవో రమణయ్యలు కోరారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో టిడిపి కూటమి నాయకులతో కలిసి ప్లాస్టిక్ నిర్మూలనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఈ నెలాఖరు నాటికి వేంపల్లెలోని దుకాణదారులు తమ వద్ద ఉన్న ప్లాస్టిక్ కవర్ల నిల్వలను పూర్తిగా విక్రయించి, అనంతరం ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు దుకాణదారులకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జూలై 1 నుంచి దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు లేదా వినియోగం కొనసాగిస్తే సంబంధిత దుకాణ యజమానులపై జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్లాస్టిక్ రహిత వేంపల్లి లక్ష్య సాధనకు ప్రతి దుకాణదారుడు సహకరించాలని కోరారు. అనంతరం టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ మన ఊరు -- మన వేంపల్లె నినాదంతో ప్రతి ఒక్కరూ వేంపల్లె అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, మొండేడు గౌస్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు వరంలా 'వీబీజీ రామ్-జీ' పథకం

**బీజేపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు దొంతు సుమన్**



**వేంపల్లె,జూన్10.అక్షర టైమ్స్:–** కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వీబీజీ రామ్–జీ పథకం గ్రామీణ ప్రజలకు వరంలా నిలుస్తుందని బీజేపీ కడప జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు దొంతు సుమన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాములూరు గుట్ట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి, అక్కడి ఉపాధి హామీ కార్మికులకు కొత్త పథకం గురించి వివరించారు. ఈ సందర్భంగా దొంతు సుమన్ మాట్లాడుతూ, ప్రస్తుతం అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వీబీజీ రామ్–జీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధి భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజల ఆర్థిక పరిస్థితుల మెరుగుదలే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు. పథకం అమలులో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగేలా రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. సుష్మ, బీజేపీ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు సునీల్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్రీను, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం

**ఆలయ కార్యనిర్వహణాధికారి సుభాష్, ఛైర్మన్ పీవీ.రమణ**

**వేంపల్లె,జూన్10.అక్షర టైమ్స్:–** దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో





బుధవారం యోగా కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ–ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సుభాష్, ఛైర్మన్ పీవీ రమణలు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఉదయం యోగా మాస్టర్ రామచంద్ర ఆధ్వర్యంలో భక్తులు యోగాసనాలు చేశారు. అనంతరం ధ్యానం చేయించి, ధ్యానం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. నిత్యం యోగాసనాలు, ధ్యానం చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు హరిప్రవీణ్, సహాయ అర్చకులు తిరుమల వేణుస్వామి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉరుకుంద ఈరన్న స్వామి హుండీ లెక్కింపు



**కౌతాళం,జూన్10.అక్షర టైమ్స్:–** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరన్న స్వామి ఆలయం నందు బుధవారం రోజున 74 రోజులకు సంబంధించి హుండీ లెక్కించారు. అందులో 1,27,68,230/–రూపాయలు వచ్చింది. బంగారం 46 గ్రాములు 280 మిల్లి గ్రాములు, వెండి 14కేజీలు 420 గ్రాములు వచ్చిందని వారు తెలిపారు.ఈ హుండీ లెక్కింపు దేవస్థానం డిప్యూటీ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె.వాణి మేడమ్ మరియు టి.జి పాండురంగా శెట్టి చైర్మన్ ఆధ్వర్యంలో మరియు పాలకమండలి సభ్యులు ఆధ్వర్యంలో జరిగినది.ఈ కార్యక్రమంలో హుండీ పర్యవేక్షణ అధికారి బి.సుధాకర్ రెడ్డి డిస్ట్రిక్ట్ ఎండోమెంట్స్ ఆఫీసర్,కర్నూల్, దేవస్థాన పర్యవేక్షకులు, అర్చకులు మరియు ఇతర సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, ఉరుకుంద సిబ్బంది మరియు శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.